తూర్పు గోదావరి, కాకినాడ
డా. బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ
వార్త
శుక్రవారం, 8 నవంబరు 2024





# వైభవంగా 18 కలశల పూజ

## అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన పాశర్లపూడి బాడవ

**మామిడికుదురు.నవంబర్07 (ప్రభాతవార్త).**

మండల పరిధిలోని పాశర్లపూడి బాడవలో తోరం బాబి స్వామి స్వగృహం వద్ద బుధవారం రాత్రి అయ్యప్పస్వామి 18 కలశల పూజ వైభవంగా జరిగింది. భారీ సంఖ్యలో స్వాములు ఈ కలశ పూజకు హాజరయ్యారు. ముందుగా స్వాములు కలశాలు తీసుకుని మేళతాళాలు, బాణా సంచా కాల్పుల నడుమ పేట తుల్లి ఆదుతూ ఊరేగింపుగా వైన తేయ గోదావరి నదికి వెళ్లారు. కలశాలలో గోదా వరి నదీ జలాలను తీసుకుని వచ్చి కలశ పూజ నిర్వహించారు. పెదపట్నం గ్రామానికి చెందిన జయంతి సుబ్బారావు గురు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వినాయకునికి, సుబ్రహ్మణ్యస్వామి వారికి, కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు జరిపించారు. అయ్యప్పస్వామి వారికి పంచామృతాలతో, పుష్పాలతో అభిషేకం చేసి సహస్ర నామాలతో అర్చన చేశారు. మానేపల్లి గ్రామానికి చెందిన కాలి శెట్టి ప్రకాష్ గురుస్వామి ఆధ్వ ర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది.

# యోగాతో మానసిక ఒత్తిడి దూరం



**మామిడికుదురు, నవంబర్ 7 (ప్రభాతవార్త :**

యోగాను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత భారత దేశానిదని యోగా గురువు ఆకుల ఉమామహేశ్వరరావు అలియాస్ ఖేతన్ అన్నారు. మామిడికుదురు కూడలిలో గల ఖేతన్ యోగా సెంటర్ యొక్క ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను విద్యార్థుల నడుమ ఆయన గురువారం ఘనంగా నిర్వహించారు. యోగా తో మానసిక ఒత్తిడి ని దూరం చేసుకోవచ్చునని, బీపీ,షుగర్, హార్ట్ సమస్యలు ఉన్న వారు కూడా యోగాసనాల ద్వారా వాటిని అదుపు చేయవచ్చునని రాజోలు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఏడిద కవీంద్ర పేర్కొన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ యోగా కారణంగా చాలా మానసిక ప్రశాంతత పొందామని, అలసట లేకుండా రోజంతా ఉత్సాహంగా ఉండటానికి యోగా ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కోట బ్రహనందం, మెండా ఆదినారాయణ, నయినాల రఘురామయ్య, మెండా శ్రీను, దొరబాబు, బత్తుల శ్రీనివాస్, శ్రీదేవి, భవాని, ప్రసాద్, సత్తిరాజు, హేమ, నయినాల వాణి రామకృష్ణ, నానాజీ, లీలా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిదినాలు సంఖ్య పెంచాలి

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, నవంబర్ 7, (ప్రభాతవార్త)**

జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య పెంచడంతోపాటు గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో హౌసింగ్, ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య, సీసీ రోడ్డు, సీసీ డ్రైన్స్ గ్రౌండింగ్ పనులు, అంగన్వాడి కేంద్రాలు తాగు నీరు, మరుగుదొడ్ల వసతుల ఏర్పాటు, క్లోరినేషన్ పనులు, డంపింగ్ యార్డులకు అనువైన ప్రదేశాలు గుర్తింపు, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ, ఆర్వో ప్లాంట్లు పనితీరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలిసి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రౌండ్ లింక్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రతి గృహం మార్చి నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులు ప్రతివారం స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలన్నారు. పీజీఆర్ఎస్ లో అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమమైన పరిష్కారాలు అందివ్వాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వెంటనే తాగు నీరు, మరుగుదొడ్ల వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో వీవీవీఎస్. లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమారు, సీపీవో పి.త్రినాథ్, డీఆర్డీఏ ఇంచార్జ్ పీడీ కె శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దిగువశివాడలో రీ సర్వే గ్రామసభ




**రౌతులపూడి,నవంబర్7(ప్రభాతవార్త):**

మండలములోని దిగివశి వాడలో సూరంపేట రెవెన్యూ రీ సర్వే భూములపై అభ్యంతరాల స్వీకరణకు గురువారం డిప్యూటీ తాసిల్దార్ నరేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను ఆయన స్వీకరించారు. పలు సందేహాలను రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్ వై. రాజశేఖర్‌రావు, వీఆర్వో గోవింద్ కుమార్, గ్రామ సచివాలయ సర్వేయర్ ఏ. మణికంఠ కేశవరావు, రైతులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



**పిఠాపురం, నవంబర్ 7, ప్రభాచవార్త :**

పిఠాపురం పట్టణం ఇందిరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు జయరాం ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. గురువారం జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య సిబ్బందితో వార్డుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ఆధ్వర్యంలో సాధారణ యన్సీడీలు, మధుమేహం, రక్తపోటు, సాధారణ క్యాన్సర్‌ల నివారణ, నియంత్రణ స్క్రీనింగ్ కోసం జనాభా – ఆధారిత స్క్రీనింగ్ ప్రోగ్రామ్ వంటి వాటిపై అవగాహన ప్రజలకు కల్పిస్తున్నామన్నారు . అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన పౌరులు స్క్రీనింగ్ కోసం లక్ష్యంగా తీసుకుని క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు. సాధారణ యన్ సీ డీ ల కోసం స్క్రీనింగ్ సర్వీస్ డెలివరీలో అంతర్భాగం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు . అలాగే జిల్లా ఆరోగ్య సౌకర్యాల స్థాయిలలో డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులు, పీహెచ్సి లు , యూపీహెచ్సు, వి.హెచ్.సిలు ఎక్కడికక్కడ ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలు చేపట్టడం జరిగిందన్నారు. ర్యాలీలో ఛాయాచిత్రాలు ప్రెస్ క్లిప్పింగ్‌లు వారు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు సర్ సివి రామన్



**పెద్దాపురం, నవంబరు 7: ప్రభాతవార్త:**

ఖగోళ మేధావి సర్ సివి రామన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ ప్రకాష్ ఎనర్జీ ప్రొఫెసర్ సంతానం సూచించారు సివి రామన్ జయంతిని పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొ. సంతానం మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి సివి రామన్ జీవితాన్ని పరికించి చూడాలన్నారు ఆయన 12వ సంవత్సరం లోనే ఫిజిక్స్ లో గోల్డ్మెడల్ సాధించి తన విజయ ప్రస్తానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ప్రపంచం గర్వించదగ్గ గొప్ప ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగారు అన్నారు. ఆయన జీవితం నేటి యువతరానికి ఆదర్శంగా నిలవాలి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం లక్ష్యంగా పంటలు పండించాలి

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, నవంబర్ 7 ప్రభాతవార్త**



జిల్లాలో ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జేసీ రాహుల్ మీనా పౌరసరఫరాల అధికారులతో కలిసి దీపం-2 పథకంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఉచిత గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేసుకునే ముందు యాక్టివ్ ఎల్పీజి కనెక్షన్, రైస్ కార్డ్ రెండింటికీ లింక్ చేయబడిన గ్యాస్ లబ్ధిదారులందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులన్నారు. లబ్ధిదారులు ఆధార్ కు అనుసంధానం చేయబడిన ఫోన్ నెంబర్ కు సందేశం వస్తుందన్నారు. ఫోన్ నెంబర్ కు సందేశం రాకపోయిన లబ్ధిదారుల ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఎవరైనా వినియోగదారు వారి అర్హత గురించి తెలిసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేయాలన్నారు. లేదా సమీపంలోని గ్యాస్ ఏజెన్సీ లేదా పౌరసరఫరాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయచ్చాన్నారు. నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్న బియ్యం కార్డుదారులు, ప్రభుత్వ ఉద్యోగం, పన్ను చెల్లింపు దారులు, 10 కంటే ఎక్కువ ఏకరాల భూమి కలిగిన సగటున 6 నెలలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ బిల్లు నమోదు అయ్యే లబ్ధిదారుల 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అనర్హులని జేసీ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ.ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం లక్ష్యంగా పంటలు పండించాలి




**సీతానగరం నవంబర్ 7 ప్రభాతవార్త.**

ప్రత్యామ్నాయ పంటలు పండించడం ద్వారా ఆహార భద్రత, లాభసాటి దిగుబడులు సాధ్యమవుతాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాధవరావు అన్నారు. మండలంలో ఇనగంటి వారి పేట గ్రామంలో రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ జి ఎల్ కె ప్రసాద్, సూపరిండెంట్ హేమస్మిత, మార్టేరు ఏరువాక సైంటిస్ట్ డాక్టర్ సీహెచ్ వి నరసంహారావు తదితరులు రైతులకు మూడు మండలాల వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కల్పించారు. వీరు మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ ఏటా రైతులు ఒకే రకమైన పంటలు పండించడం ద్వారా పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ప్రత్యామ్నాయ పంటలు అనగా అపరాలు, బంతి, చెరకు, అరటి వంటి పంటలు పండించి స్వయంగా రైతులే అమ్ముకునేలా చేయాలని దాని వల్ల అధిక లాభాలు పొందవచ్చునని అన్నారు. పుగాకు పంట ఉత్పత్తిని తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్రం ప్రత్యేక విధానాన్ని తీసుకొచ్చి పరిమితికి లోబడి పండించేలా చర్యలు చేపట్టిందని రైతులు పొగాకు ప్రత్యామ్నాయంగా పంటలు వేయాలని కోరారు. సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించడం ద్వారా దిగుబడితో పాటు నాణ్యమైన ఉత్పత్తులు, భూ సారాన్ని కాపాడిన వారమవుతామని అన్నారు. వ్యవసాయ శాఖ అందించే సబ్సిడీలు, సలహాలు, సూచనలు పాటించి పంటలు పండించడం మంచిదని గతంలోలా కాకుండా రైతులకు అందుబాటులో సిబ్బంది ఉండడం, పొలం పిలుస్తుంది వంటి కార్యక్రమాలు రైతుకి మేలు చేస్తాయని అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా పంటలు మార్చడం ఎరువులు వినియోగించడం చేయాలని తద్వారా అందరికీ నాణ్యమైన ఆహారం తీసుకోవడమే లక్ష్యంగా వ్యవసాయం చేయడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడి మల్లికార్జునరావు, ఏఓ సూర్య రమేష్, ఏఓ రాజేశ్వరీ, రైతులు కాట్రగడ్డ సత్యనారాయణ, చిట్టూరి రంగారావు, కాంద్రు శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.

# సింగవరంలో అగ్నిప్రమాదం

## రూ. 10లక్షలు ఆస్తి నష్టం



**సీతానగరం నవంబర్ 7 ప్రభాతవార్త.**

మండలంలో సింగవరం గ్రామంలో అగ్నిప్రమాదం జరిగింది. చిత్రోతు సీతారత్నంకు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధమైంది. సుమారు 10లక్షలు అస్థి నష్టం జరిగింది. 10కాసుల బంగారం, మూడు లక్షల నగదు, ఇంటి, పొలం దస్తావేజీలు ఇతర కాగితాలు పూర్తిగా దగ్ధమైనాయి. రాజమహేంద్ర వరం నుంచీ ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది చేరుకుని వివరాలు నమోదు చేశారు. ప్రమాద ఘటనా స్థలికి చేరుకునే సరికి పూర్తిగా దగ్ధమవగా అగ్నిమాపక కేంద్రం నియోజక వర్గం కేంద్రంలో తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఏపీ సిఎన్ఎఫ్ ఎంటి పై విచారణ



**రౌతులపూడి, నవంబర్ 7 (ప్రభాతవార్త):**

రైతు సాధికారిక సంస్థ తుని డివిజన్, రౌతులపూడి శంకవరం, మండలాల క్లస్టర్ మాస్టర్ ట్రైనీ గాది వరలక్ష్మి పై వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం రౌతులపూడి రైతు భరోసా కేంద్రం నందు ఆ సంస్థ రాష్ట్ర కన్సల్టెంట్ అరుణ, భానుమతి విచారణ నిర్వహించారు. ఫిర్యాదులో పేర్కొన అంశాలపై రైతులు, సిబ్బంది ని విడివిడిగా ప్రశ్నించారు. ఎంటి ని ఏదైనా అడిగితే ఉద్యోగం నుండి తొలగిస్తానని బెదిరిస్తున్నారు. అంతేగాకుండా కొంతమందికి జీతాలు నిలిపేసిందన్నారు. సంస్థ ద్వారా రైతులకు ఇచ్చే కిట్స్ తదితర సామాగ్రిని పక్కదారి పట్టించిందని రైతులు వెల్లడించారు. విచారణ అధికారిణి సమక్షంలోనే ఫిర్యాదుదారులపై ఆమె వాగ్వాదానికి దిగింది. అక్రమాలు లేకుంటే ఎందుకు వాగ్వాదం చేయాలంటూ రైతులు విచారణ అధికారిణికి వెల్లడించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

# నేరాల అదుపునకు వ్యాపారులు సహకరించాలి : డీఎస్పీ



**పెద్దాపురం నవంబరు 7 ప్రభాతవార్త :**

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో నేరాల అదుపుకు వ్యాపారస్తులు సహకరించాలని పెద్దాపురం డి.ఎస్.పి శ్రీ హరి రాజు పిలుపునిచ్చారు. రావణాలో జిల్లాలోనే ముఖ్యమైన కూడలి అయిన సామర్లకోట రైల్వే జంక్షన్ బస్టాండ్ పెద్దాపురం పరిసర ప్రాంతాలలో నేరాలు జరిగే అవకాశం అధికంగా ఉన్నందున వాటిని అదుపు చేసేందుకు వ్యాపారులు వారి దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సహకరించాలని పెద్దాపురం డిఎస్పీ కె శ్రీహరి రాజు సూచించారు. సామర్లకోట పరిసర ప్రాంతాల్లో నేరాల అదుపులో భాగంగా చేపట్టే అప్రమత్త చర్యల్లో భాగంగా స్థానిక స్టేషన్ సెంటర్, ఆర్టీసి బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల అనుకూలతపై గురువారం పరిశీలన జరిపారు. పలు వ్యాపారులు, ఆర్టీసి అధికారులు, రైల్వే అధికారులతో డిఎస్పి మాట్లాడారు. ఎవరి పరిసరాల్లో వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చునన్నారు. తెచ్చిపోతున్న యువత ఆగడాలు, గంజాయి వినియోగం, దొంహతనాలు, ఈవిటీజింగ్ వంటి నేరాలు అన్నిటికీ సీసీ కెమెరాల వలన పరిస్కారం లభిస్తుందాన్నారు. కాబట్టి ఇప్పటి వరకు సీసీ కెమెరాలు లేని వ్యాపారులు వాటిని ఏర్పాటు చెయ్యాలని, పాడైనా కెమెరాలు వినియోగంలోకి తీసుకు రావాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్ల ఆవరణాల్లో కూడా సీసీ కెమెరాలు అధికారులు ఏర్పాటు చేసి నేరాల అదుపునకు సహకరించాలని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ కృష్ణ భగవాన్, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు పాల్గొన్నారు.

# అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్ట్

**గోపాలపురం నవంబర్ 07, ప్రభాతవార్త:**

సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ఫోటోలు మార్ఫింగ్ చేసి, అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టింగ్లు పెట్టిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు గోపాలపురం ఎస్సై సతీష్ కుమార్ గురువారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. రంగంపేట మండలం, వడిశలేరు గ్రామానికి చెందిన వీరాబత్తుల చంద్రశేఖర్ సోషల్ మీడియా వేదికగా పార్టీల మధ్య విబేధాలు చెలరేగాలా, కార్యకర్తల మధ్య గొడవలు వచ్చే విధంగా ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ తదితర మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్నారు. దింతో ఐటీ యాక్ట్ కింద అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దింతో గురువారం అతన్ని సిఐ నారాయణ నాయక్ పర్యవేక్షణలో గోపాలపురంలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులపైన, రాజకీయ పార్టీల మధ్య గొడవలు చెలరేగేలా పోస్టులు పెట్టినా, అసత్య ప్రచారాలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ముందస్తు క్యాన్సర్ పరీక్షలు




**మామిడికుదురు, నవంబర్ 7 ప్రభాతవార్త :**

ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్ వంటి వ్యాధి నుంచి కూడా రక్షణ పొందవచ్చునని వైద్యులు చెబుతున్నారు. గురువారం అందరికి క్యాన్సర్ పరీక్షలు అనే అంశం పై క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అనే స్లోగన్ తో నగరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతీ పౌరునికీ వారి ఇంటి వద్దనే ఉచితంగా పరీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డా.ప్రశాంత్, సి.హెచ్.ఓ. సత్యవతి, సూపర్వైజర్ సత్యనారాయణ ఎం.ఎల్.హెచ్.పి.లు,హెల్త్ అసిస్టెంట్స్, ఎ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

# ఖబరిస్తాన్‌కు స్థలం కేటాయించాలని ముస్లింల ఆందోళన

## ఈతకోట పంచాయతీ కార్యాలయం వద్ద మృతదేహంతో నిరసన

**రావులపాలెం, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**



ఈతకోట నెక్కంటి కాలనీకి చెందిన ముస్లింలు మృతి చెందిన వారి అంత్యక్రియలు నిర్వహించేందుకు బరియల్ గ్రౌండ్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం మీరాబీ అనే మహిళ మృతి చెందింది. దీంతో గ్రామానికి చెందిన ముస్లింలు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మృతదేహంతో నిరసనకు దిగారు. ఎన్నో ఏళ్ళుగా తాము ఇక్కడే నివాసం ఉంటున్నా ఖబరిస్థాన్ కు అవసరమైన స్థలం లేకపోవడంతో ఎవరైనా మరణిస్తే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొంటున్నామన్నారు. 2022లో స్థానిక నెక్కంటి కాలనీలో ఐదు సెంట్ల స్థలం కేటాయించినా తమకు అప్పగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎవరైనా మరణిస్తే రావులపాలెం, వెదిరేశ్వరం తదితర గ్రామాల్లో అంత్యక్రియలు చేస్తున్నామని తెలిపారు. అయితే గ్రామాల్లో కూడా సరిపడ స్థలం లేకపోవడంతో తమ గ్రామానికి చెందిన వారి అంత్యక్రియలకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, దీంతో గత్యంతరం లేక ఆందోళన చేపట్టామని తెలిపారు. దీంతో రావులపాలెం సిఐ శేఖర్ బాబు, ఎస్సై చంటి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి), మాసాబత్తుల ఆనందరావు, ఉప సర్పంచ్ ఏనుగుపల్లి నాగార్జున, పంచాయతీ అధికారులు స్థానిక పంచాయతీ కార్యాలయంలో ముస్లిం సంఘ పెద్దలతో చర్చలు జరిపారు. బరియల్ గ్రౌండ్‌కు ఐదు సెంట్ల స్థలం అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# కాలువలో గుర్తు తెలియని మృతదేహం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:**

జిల్లాలోని కాకినాడ ఏటిమొగ బోటు యార్డ్ సమీపంలో రేగు కాలువలో బుధవారం సాయంత్రం సుమారు 25 సంవత్సరములు కలిగిన యువకుడు శవం గుర్తించడం జరిగిందని పోర్టు పోలీస్ స్టేషన్ సీఐ సునీల్ కుమార్ మీడియాకు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు స్థానిక పోర్ట్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఎస్సై జానీ భాష కోరారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ





**ప్రత్తిపాడు నవంబర్ 07ప్రభాత వార్త :**
మండలంలో శాంతి ఆశ్రమం పీహెచ్సీ పరిధిలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ గురువారం జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శాంతి ఆశ్రమం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు బాలికలు క్యాన్సర్ ఆరోగ్య సంరక్షణ కోసం ముందస్తు పరీక్షలు, సత్వర చికిత్స చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌కు అందుబాటులో ఉన్న చికిత్సల గురించి, క్యాన్సర్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బూరుగుపూడిలో అయ్యప్ప లక్ష బిల్వార్చన



**కిర్లంపూడి/గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**
కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన పడిపూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అధిదిగా పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప దీక్షా స్వాములు పాడిన పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠంశెట్టి రమేష్, హరితేజ, రామవరం ఎంపిటిసి దొడ్డ శ్రీను,రామిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో పలువురితో ఎమ్మెల్యే నెహ్రూ భేటీ



**జగ్గంపేట/గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**
తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తిరుమలలో పలువురినిఇ మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడును, టీటీడీ దేవస్థానం జేఈవో వెంకయ్య చౌదరిని, కుప్పంకు చెందిన టిటిడి పాలక మండల సభ్యులు శాంతా రామ్ తదితరులను కలవడం జరిగిందన్నారు. తిరుమలలో మంత్రాలయం పీఠాధిపతులను కలిసి ఆశీస్సులు తీసుకున్న జ్యోతుల నెహ్రూ శుక్రవారం పాలకమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తానని తెలిపారు.

## ఘనంగా సీవీ రామన్ జయంతి వేడుక



**గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో భారత భౌతిక శాస్త్రవేత్త నోబెల్ బహుమతి విజేత సీ వీ రామన్ 136 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వారు నిర్వహించిన కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా" ఆదిరెడ్డి రమేష్ ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 7న భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విజ్ఞాన శాస్త్ర రంగంలో అత్యంత ప్రముఖులలో ఒకరిని గౌరవిస్తూ డాక్టర్ సి వి రామన్ జన్మదినోత్సవం జరుపుకుంటారు. డాక్టర్ చంద్రశేఖర వేంకట రామన్, భౌతిక శాస్త్రానికి అద్భుతమైన రచనలు చేశారు, తద్వారా అతను సైన్స్ లో మొదటి భారతీయ నోబెల్ గ్రహీత గా నిలిచారు. రామన్ ఎఫెక్ట్ యొక్క అతని ఆవిష్కరణ కాంతి పరిక్షేపణం అర్థం చేసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది అతని పని ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు తరతరాల శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డా సుబ్బారావు, వివిధ శాఖల విభాగాధిపతులు, ఫాకల్టీ మెంబెర్స్, విద్యార్థులు గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి లక్ష బిళ్వార్చన



**జగ్గంపేట/గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**
జగ్గంపేట మండలం నరేంద్రపట్నంలో లక్ష బిళ్వార్చన పూజ ఘనంగా నిర్వహించారు.అనంతరం పడిపూజ నిర్వహించారు. అయ్యప్పస్వామి లక్ష బిల్వార్చన పడిపూజకు జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వీరు స్వామి, రామ వరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్,కాయల మణికంఠ, గంధం శ్రీనివాస్,బచ్చల రాజు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతాలు కల్గించే వారిపై ప్రత్యేక నిఘా

### ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్
### రావులపాలెం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ తనిఖీ



**రావులపాలెం, నవంబరు 07 (ప్రభాతవార్త) :**
గంజాయి రవాణా, విక్రయాలపై కూడా నిఘా పెట్టామని ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్ హెచ్చరించారు.రావులపాలెం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను బుధవారం రాత్రి ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మోటార్ సైకిళ్ళపై ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి 10 నుంచి 15 కేజీల వరకు గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా విక్రయాలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. గతంలో గంజాయ రవాణా చేసిన వారే కొత్తగా ఈ తరహాలో రవాణా, విక్రయాలు చేస్తున్నట్టు గుర్తించామన్నారు. గత ఐదేళ్లలో గంజాయి కేసుల్లో ఉన్న వారి వివరాలను సేకరించి వారి కదలికలపై నిఘా పెట్టామని చెప్పారు. మళ్ళీ మళ్ళీ ఇదే నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసేలా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇతరులను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా గ్రూపుల్లో వివాదాస్పద పోస్టులు పెడితే అడ్మిన్లు అప్రమత్తమై డిలేట్ చేయాలని, లేనిపక్షంలో పోస్టులు పెట్టిన వారితో పాటు అడ్మిన్లు బాధ్యులు అవుతారని ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాల విభజన తర్వాత అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పోలీసు సిబ్బంది కొరత ఏర్పడిందని, డిసెంబర్ నెలలో పోలీస్ రిక్రూట్మెంట్ జరగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని నియమిస్తామని వెల్లడించారు. జిల్లాల విభజన తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ జిల్లాలో ఉండడానికి అధిక శాతం సిబ్బంది మొగ్గు చూపడంతో జిల్లాలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల కొరత ఉందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని త్వరలో జరిగే రిక్రూట్మెంట్ అనంతరం ట్రాఫిక్, శాంతి భద్రతల సమస్యలు ఉండే రావులపాలెం, అమలాపురం టౌన్ వంటి ప్రాంతాలకు ఎక్కువ మంది సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. ప్రత్యేకంగా సి.సి.ఎస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. కోనసీమ ముఖద్వారంగా, జాతీయ రహదారిని ఆనుకుని ముఖ్య కూడలిగా ఉన్న రావులపాలెం ప్రాంతం ప్రాధాన్యతను గుర్తించి కొద్ది నెలల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ ను అప్ గ్రేడ్ చేసామని చెప్పారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ హౌస్ ఆఫీసర్ గా ఉండేలా రావులపాలెం టౌన్ పోలీస్ స్టేషన్, మూడు పోలీసు స్టేషన్లతో రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసామన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు, చోరీలు ఎక్కువ జరుగుతున్నట్టు గుర్తించి ఏలూరు రేంజ్ లోనే ఈ ఒక్క పోలీస్ స్టేషన్ మాత్రమే అప్ గ్రేడ్ చేసామని గుర్తు చేసారు. రిక్రూట్మెంట్ అనంతరం ఇక్కడ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సి.సి.ఎస్ ఎస్సైని నియమిస్తామని చెప్పారు

గత నెల రోజులుగా పాత నేరస్తుల వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. కొంత కాలంగా వేలిముద్రలను సేకరించే వ్యవస్థ పనిచేయకపోవడంతో పాత నేరస్తులను గుర్తించే వీలు లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం మరమ్మత్తులు పూర్తి చేసామని పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టామని చెప్పారు. వారి వేలిముద్రలు, ఫోటోలను డేటా బేస్ సాఫ్ట్వేర్ లో అప్ లోడ్ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో నేరస్తులు ఒక జిల్లాలో నేరం చేసి మరొక జిల్లాకు వెళ్ళి తప్పించుకు తిరుగుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. నెలకు ఒకసారి అన్ని జిల్లాల సి.సి.ఎస్ టీంలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేర సమాచారాన్ని ఒకరికొకరు పంచుకోవడం ద్వారా నేరస్తులపై నిఘా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చేధించలేకపోయిన చోరీలు, దోపిడీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాలను అదుపు చేసేందుకు ప్రతి జిల్లాలో 8 నుంచి 10 వేల సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అందులో భాగంగా గౌతమి, వశిష్ట గోదావరి బ్రిడ్జిలపై ఆత్మహత్యాయత్నం చేసే వారిని గుర్తించేందుకు సి.సి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేసి ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి.వి.కృష్ణారావు, కొత్తపేట డీఎస్పీ వై. గోవిందరావు, రావులపాలెం టౌన్, రూరల్ సిఐలు ఎం. శేఖర్ బాబు, సి.హెచ్.విద్యాసాగర్, ఆలమూరు, కొత్తపేట, ఆత్రేయపురం ఎస్సైలు ఎం. అశోక్, జి. సురేంద్ర, ఎం. రాము తదితరులు పాల్గొన్నారు.

## తగిన ధ్రువపత్రంతో ట్రాక్టర్ ద్వారా ఇసుకను తీసుకెళ్లవచ్చు



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, నవంబర్ 7 ప్రభాతవార్త**
అర్బన్ వినియోగదారులకు కోటిలింగాల, ధవళేశ్వరం గాయత్రీ ర్యాంపు ఇసుక లభ్యత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ పనులకు అనుగుణంగా ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు, ట్రాక్టర్లు ద్వారా నేరుగా ఇసుకను తీసుకొని వెళ్ళ అవకాశం ఉందన్నారు. జిల్లాలో కొత్తగా కొవ్వూరు డివిజన్ పరిధిలో మరో ఎనిమిది డిసిల్టేషన్ పాయింట్స్ లో 7,21,500 మెట్రిక్ టన్నుల ఇసుకను శుక్రవారం నుంచి అందుబాటులో తీసుకొని రావడం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో 16 ఒపెన్ రిచ్ లు ద్వారా 11,13,450 మెట్రిక్ టన్నులు అందుబాటు లో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 22 డిసిల్టేషన్ పాయింట్స్ లో 4,95,000 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచినట్లు, అందులో కొవ్వూరు డివిజన్ పరిధిలో ఆరు రిచ్ లలో 2,52,500 మెట్రిక్ టన్నులు, రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో 16 రీచ్ లలో 2,43,500 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని వినియోగదారులకు కోటిలింగాలు, ధవళేశ్వరం గాయత్రి రిచ్ లలో ఇసుకను అందుబాటులో ఉంచామని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. జిల్లాలో కొత్తగా అందుబాటులోకి తీసుకుని వస్తున్న ఎనిమిది పాయింట్స్ లలో వాడపల్లి రీచ్ లో 60 వేలు ఎమ్‌టిలు, ఔరంగాబాద్ రెండు రిచ్‌లలో 90 వేలు ఎమ్‌టిలు, ఎరినమ్మ రీచ్ లో 37,500 ఎమ్ టిలు, కొవ్వూరు లో 15 వేలు ఎమ్‌టీలు, దండగుంట రేవులో 45 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులొ ఉందని పేర్కొన్నారు. ట్రాక్టర్లు ద్వారా ఇసుకను నేరుగా తీసుకుని వెళ్ళ వొచ్చునని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఇంటి నిర్మాణం చేపట్టడం కోసం ఇంటి ప్లాన్ తోను, ఇతర ఇంటి మరమ్మత్తు పనులకు సంబంధించి గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా ధృవపత్రం పొంది ఇసుకను తీసుకుని వెళ్ళే వోచ్చునని తెలిపారు.

## తుపాకీ తుటాల కలకలం




**రాజమహేంద్రవరం నవంబర్ 7 ప్రభాతవార్త**
ప్యాసింజర్ బ్యాగ్‌లను స్కానింగ్ చేసే సమయంలో తుపాకీ తుటాలను గురువారం ఎస్పీఎఫ్ పోలీసులు గుర్తించారు. ఆరు తుటాలు స్వాధీనం చేసుకుని అనంతరం ప్యాసింజర్‌ను కోరుకొండ పోలీసుస్టేషన్ కు తరలించారు. రాజమండ్రి ఎయిర్ పోర్ట్ నుండి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో బ్యాగ్‌లో తుటాలను పట్టుకున్న పోలీసులు కనుగొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బుల్లెట్‌లకు అనుమతులున్న ఎయిర్‌పోర్ట్ నిభందనలు పాటించక పోవడం తో చర్యలు తీసుకున్నట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు చెబుతున్నారు.

## గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**జగ్గంపేట/గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**
గ్రామంలోని ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జగ్గంపేట సీఐ వైర్ కే శ్రీనివాస్ అన్నారు. జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో గురువారం స్థానిక సచివాలయంలో గ్రామస్తులతో జగ్గంపేట ఎస్సై టీ.రఘునాథరావు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వైర్ కే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రామవరం గ్రామం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున గ్రామస్తులంతా రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరగాలు గ్రామాలలోని ప్రజలకు సెల్ఫోన్ ద్వారా లింకులు పంపించి మీయొక్క ఎకౌంట్లో నగదును దోచుకుంటున్నారని ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా, అపరిచిత వ్యక్తులు పంపించే ఆన్లైన్, వాట్సప్ లింకులను క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా డిజిటల్ అరెస్టులో, ఆన్లైన్ వస్తువుల కొనుగోలు, ఆన్లైన్ మోసాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గ్రామస్తులంతా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా నిషేధిత పదార్థాలైన గంజాయి, నాటు సారా, ఇతర మత్తు పదార్థాలను తయారుచేసిన, అమ్మిన, రవాణా చేస్తున్న జగ్గంపేట సీఐ 9440796529, జగ్గంపేట ఎస్సై 9440796569 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### అయోధ్య రామాలయానికి
## పంచలోహ విగ్రహాలు బహుకరణ



**కోనసీమ బ్యూరో (మండపేట) ప్రభాత వార్త**
మండపేట మండలం మారేడుబాక గ్రామానికి చెందిన శిల్పి వాసా శ్రీనివాస్ లక్ష్మిపార్వతి దంపతులు తమ సొంత ఖర్చులతో స్వయంగా శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి బాలరాముడి పంచలోహ విగ్రహాలను తయారు చేశారు. వీటిని అయోధ్య రామాలయానికి బహుకరించారు. గురువారం విగ్రహాలను టిడిపి యువ నాయకులు వి.సాయికుమార్ బాబు, వేగుళ్ళ అజయ్ లు అయోధ్య రామాలయ ట్రస్ట్ సభ్యులైన చల్లా శ్రీనివాస శర్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీస్ విద్య సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, పుట్టా రాంబాబు, ఓగిరాల ప్రసాద్, లంగోజు కృష్ణ మోహన్, అల్లక శ్రీనివాసు, ఉప్పు భద్రరావు, అల్లం ఏడుకొండలు, అల్లం గణేష్, నేమాల వీరబాబు, పొన్నాడ నాగార్జున, మాజీ కౌన్సిలర్ లు వాసా రవికిరణ్, బండి గోవిందు, శిరంగి ఈశ్వరరావు, సర్పంచ్ మటపర్తి గోవిందరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు పెంకె గంగాధర్ తదితర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు



**కోనసీమ బ్యూరో (మండపేట) ప్రభాతవార్త**
మండపేట కలువ పువ్వు సెంటర్ లో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు గురువారం నుండి ఆదివారం వరకు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం తిరువీధి ఉత్సవం జరుగుతుంది. ఊరేగింపు నిర్వహిస్తారు. సాయంత్రం సామూ హిక దివ్య తిరు కళ్యాణం నిర్వహిస్తారు. కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరరావు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని తరించాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు పాతిక లక్షల పరిహారం ఇవ్వాలి




**నిడదవోలు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై మరణించిన మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 25 లక్షల పరిహారం ఇచ్చి, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టికె విశ్వేశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు కుటుంబానికి 50 లక్షలు లేదా కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని చెప్పేవారు. అటువంటిది ఇప్పుడు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన కుటుంబ సభ్యులకి ఐదు లక్షల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం ఏంటని ప్రశ్నించారు. గురువారం విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలతో కలిసి తాడిపర్రు గ్రామంలో మృతులు బోల్లా వీర్రాజు, మారిశెట్టి మణికంఠ, పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరుటూరి రామకృష్ణ వరప్రసాద్ చౌదరి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడవరపు భద్రం దొర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.అరుణకుమారి, నిడదవోలు పట్టణ కార్యదర్శి షేక్ ఖాసిం, మైనారిటీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ జాహ, పెరవలి మండల అధ్యక్షులు బుద్దాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

## నేడు బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**పెద్దాపురం, నవంబరు 7 :ప్రభాతవార్త:**
పెద్దాపురం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభిస్తున్న టు పెద్దాపురం నియోజవర్గ బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గొరకపూడి చిన్నయ్య దొర తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన అన్నా క్యాంటీన్ ఎదురుగా గల రోడ్లో కార్యాలయ భవనాన్ని ఎంపిక చేసినట్టు తెలిపారు. బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. నియోజకవర్గ పరిధిలోని బిజెపి కార్యకర్తలు నాయకులు కూటమి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# ఈనెల 11వ తేదీ నుండి జాతీయ రహదారి విస్తరణ సర్వే



**కోనసీమ జిల్లా బ్యూరో, నవంబర్ 7 ప్రభాతవార్త**
రావులపాలెం నుండి అమలాపురం వరకు జాతీయ రహదారి 216 ఇ విస్తరణ పనులకు ఈ నెల 11 వ తేదీ నుండి సర్వే నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి సర్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖల సమ న్వయంతో నిర్వహించాల ని ఆదేశించారు. గురువా రం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెవెన్యూ సర్వే రహదారు లు భవనాలు శాఖ ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్కో అధికారులతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమలాపురం అంబాజీ పేట, కొత్తపేట, అయిన విల్లి, రావులపాలెం మండలాల మీదుగా ఈ జాతీయ రహదారి 216 ఇ సుమారు 23 మీటర్ల వెడల్పుతో విస్తరించడా నికి డి పి ఆర్ రూపొందిం చడానికి చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. తొలుతగా విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ నిర్వ హణ కై ఈ నెల 11 నుం డి వారం రోజులపాటు పూర్తిగా సర్వే నిర్వ హించాలని ఆదేశించారు ఈ మార్గం వెంబడి ఉన్న పైపులైన్లు ట్రాన్స్కో ట్రాన్స్ఫార్మర్లు తదితర కట్టడాలను గుర్తించి వాటి మార్పుకు ఆయా శాఖల ద్వారా నివేదికలను ఆయా శాఖల హెచ్వోడీ లు తద్వారా జాతీయ రహదారుల శాఖకు సమర్పించాలన్నారు. జల వనరుల శాఖ అధికారులు పంట కాలువ వెంబడి ఉన్న భూముల సర్వే నెంబర్ల ను విస్తీర్ణం తాలూకా వివరాలు కూడా జాతీయ రహదారుల అధికారు లకు అందజేయాలన్నారు జియో కోఆర్డినేట్స్ తో సర్వేను నిర్వహించాలని సూచించారు. ఈ సర్వే ప్రక్రియలో రహదారి వెంబడి ప్రభుత్వ కట్ట డాలు ఆస్తులు ఉన్న శాఖల అధికారులు సకాలంలో స్పందించి తమ శాఖల హెచ్వోడీ ల ద్వారా నివేదికలను జాతీయ రహదారుల విభాగానికి సమర్పించా లని ఆమె సూచించారు. జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాల కులు ఐదు మండలాల నుండి సర్వేయర్లను నియమించాలని జాతీ య రహదారుల అధి కారులు తమ సాంకేతిక సిబ్బందిని ఈ సర్వే ప్రక్రియకు నియమించాల ని ఆమె ఆదేశించారు. ఈ జాతీయ రహదారి వెంబ డి 5.8 కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ ఏర్పాటు చేయా ల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. విస్తర ణలో ఆక్రమణలు ఉంటే తొలగించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారులు విభాగం కార్యనిర్వాకి ఇంజనీర్ ఈ శ్రీనివాసులు డివిజనల్ ఇంజనీర్ టీ నిక్కి క్రజ్ ఏ ఈ నెల్ల శ్రీను, ఆర్డీవోలు కే మాధవి, పి శ్రీఖర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ బి. రాము, ఆర్డబ్ల్యూఎస్ ఎస్, ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ రవికుమార్ జల వనరుల శాఖ డివిజనల్ ఇంజనీర్ బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

